

మల్లాది వేంకటకృష్ణ శర్మ

రాముడు రోము దేశపువాడనీ, మగస్తనీసు అగస్త్యుని సంతతివాడనీ, తేమ్సు తమసా నది అనీ, కిష్కింధ కాశీ అనీ, దండకారణ్యం దక్షిణాఫ్రికా అనీ, పొరబాటున వాల్మీకి వ్యాసుని భారతంలోని కొందరు మనుష్యులను వాడుకున్నాడనీ, రామాయణంలో రాముడు తమ్ముడైన లక్ష్మణుడూ, భారతంలో దుర్యోధనుని కొడుకు లక్ష్మణకుమారుడూ, ఒక్కడే అనీ, భారత రామాయణాల్లో వాయుపుత్రులిద్దరూ ఒక్కరే అనీ—అలాగే సూర్యపుత్రుడు సుగ్రీవుడూ, కర్ణుడూ, ఒకడేననీ, భారత రామాయణ కథలు రెండూ ఏకకాలమందే జరిగేయనీ అతని వాదన. ఇలాటి కబుర్లు కనకాచలం చెబుతూ వుంటే స్టూడెంట్లు తన్మయులైపోయి వినేవారు. ఇంత వరకూ ప్రచారంలో వున్న ప్రపంచ చరిత్ర అబద్ధమని ఎన్నోసార్లు ఘంటాపథంగా చెప్పేడు. కళ్లద్దాలు బద్దలయేట్టు పాత తాటాకులు చదివి చదివి ఈ అభిప్రాయాని కొచ్చాడు, కనకాచలం. తన యింట్లో ఏవంక చూచినా బళ్ళకొద్దీ తాటాకులూ, కాగితాలూ రాగి రేకులూ—పత్రాలూ—ఇంటిచుట్టూ ముక్కూ మొహం లేని బొమ్మలూ, రాళ్ళూ—శాసనాలూ—రాత్రి సాధారణంగా అక్కడికి దీపంలేనిదే ఎవరూ రారు. నెల జీతం అందుకుంటాడు, వెంటనే ఫోటోగ్రాఫర్ని తీసుకొని నాలుగు రోజులు సెలవు పెట్టి నాలుగు గ్రామాలూ తిరిగి, రెండు పుంజీల ఫోటోలు తీసుకొస్తాడు. ఇవన్నీ శాసనాలని కట్టకట్టి భారతికి పంపుతే, వాళ్ళు దయ కలిగితే ప్రకటిస్తారు లేకుంటే లేదు.

మండు వేసంగిని తిన్నగా బయలుదేరేడు నలుగురు శిష్యులతో కనకాచలం గాలిషికారు కోసం—క్రిందటికి "వేదంబుల్ తలక్రిందుగా చదివి" అన్నట్టు తలక్రిందుగా పురాణ కథలు చెబుతూ వుంటే వాళ్లు వింటూ మార్గాయాసం లేకుండా చాలాదూరం నడిచారు. కనకాచలం దూరాన ఒక లోతు జాగా చూపించి "చూశారా, అదే కారవేలుని నుయ్యి—అప్పుడు కరువు వచ్చి నీటి కిబ్బంది కలిగితే ఒక్క రాత్రిలో త్రవ్వించాడిది—ఇక్కడ ఆ శాసనాలుకూడా వుంటాయి" అని ఆ లోతు జాగాలో ప్రవేశిం

చాడు. కనుచూపుమేరను రైలు కమ్ములు కనిపిస్తున్నాయి—సూర్యాస్తమానం అవుతూంది. కనకాచలం నలుమొహాలా చూచి సగం పాతివున్న ఒక పెద్ద రాతిదగ్గర నిలుచుకొని, ఎగాదిగా చూచి, చుట్టుపట్ల రాళ్ళని పరిశీలించి దూరాన కనిపిస్తూన్న పల్లెనుంచి మనుష్యులనూ బండినీ తెప్పించి, ఆరాళ్లు త్రవ్వించి, బండికి ఎక్కించి రాత్రి ఎనిమిదిగంటలకు ఇల్లు చేరుకున్నాడు.

రెండు గ్యాసులైట్లు తెప్పించి పరీక్ష సాగించాడు. ఎంత కనిపించినా పట్టె నామంలాగు మూడు గీతలు కనిపిస్తున్నాయి. మరి కొన్ని గీతలు వంకరగా వున్నాయి. చాలా పురాతన శాసనము లవడంచేత అక్షరాలు కనిపించలేదనుకున్నాడు. అక్షరపు గురుతు లున్నాయి. మరునాడు సెలవుపెట్టి పరీక్ష సాగించాడు. 'దు' అని ఒక అక్షరంలాగు కనిపించింది. కొసకు దు అని నిర్ణయంచేసుకొని ఈ శిలాశాసనం దుర్ముఖి సంవత్సరంలోనిదా, లేక దుందుభి సంవత్సరంలోనిదా! అని సందేహం కలిగింది—ఒక అక్షరం కనిపించగానే అత డింత ఆనందం పొందినప్పుడు—అదే అన్ని అక్షరాలూ కనిపిస్తే?—వెంటనే కలకత్తాకు రెండువందల రూపాయిల విలువ గల ద్రావకములకు ఆర్డరిచ్చాడు. నిద్రాహారాలు విడిచిపెట్టి రాత్రింబగళ్లు భూతద్దాలతో అలాగ పరిశీలిస్తూనే వున్నాడు. ఇంతలో ద్రావకాలన్నీ వొచ్చాయి—ఇన్ని కెమికల్సు ఆ రాళ్ళమీద స్నానంపోసి వెతికేడు. ఆ వంకర గీతలు తప్ప ఏమీ కనబడవు. క్రిందామీదా త్రిప్పి త్రిప్పి చూస్తున్నాడు. వెనకనుంచి పోలీసు సూపరెంటు కొందరు జవాన్లతో వొచ్చి "మీరేనా కనకాచలంగారు" అన్నాడు.

"చిత్తం—కాస్తసేపు కూర్చోండిసార్—ఇప్పుడే వొస్తాను."

"ఏమిటీ రాళ్ళమీద అలాగు వెతుకుతున్నారు."



"ఇవి రాళ్లు కావండి—శాసనాలు—కారవేలునియొక్క శాసనాలు ఈ పట్టె నామంలాటి త్రిశూల రేఖవుందే—అది—అతని గురుతు."

"ఇవి ఎక్కడనుంచి తెచ్చారు?"

"పెదపాడునుంచి. అది మునుపు కారవేలుని నుయ్యి అని పేరు—రానురాను మనవాళ్ళు కామయ్యనుయ్యి అని వాడుక చేస్తున్నారండి. క్రీస్తుకు పూర్వం మూడువందల సంవత్సరంలో ఈ నుయ్యి త్రవ్వించినట్టు ఈ మూడు గీతలవల్లా తెలుస్తూందండి. ఇంకా చాలా కనుక్కోవలసిన

విషయాలున్నా బహు పురాతనపు శాసనం కావడంచేత కష్టంగా వుంది."

"నేను పోల్చుకున్నానండి."

"ఏమిటి పోల్చుకున్నారండి."

"ఇవి బెంగాల్ నాగపూర్ రైల్వేవారి సర్వే రాళ్ళండి—కావలిస్తే ఇదిగో సాక్ష్యం" చేతికి సెర్చి వారంటు ఇచ్చాడు—ఆశ్చర్యంతో నిల బడి పోయినాడు కనకాచలం.

"ఆరి దీనిల్లు బంగారంగానూ రెండువందల రూపాయిల కెమికల్సు పోశాను. బెంగాల్ నాగ పూర్ రైల్వే సర్వేరాళ్ళా యివి!"

రాళ్లు పట్టించుకొని పోలీసువారు వెళ్ళిపోయి నారు.


గుణము లేకపోయిన ఆరు రూపాయలు వాపసు చేయబడును.

# గర్భ సంజీవి తైలము



స్త్రీలకు బహిష్ఠ కాలమున వచ్చు ముట్టు కుట్టును ఈ మందు తత్ క్షణమే పోగొట్టును. మాసాంతమునకు సరిగ బహిష్టలు కాని స్త్రీలకు సాధారణ ముగా వచ్చు రోగములన్నిటిని, అనగా దగ్గు, అంటుకుట్టు, జ్వరము, వాయువు, అసంపూర్ణ రక్త స్రావము, తలదిమ్మ, తలనొప్పి, ఒళ్లు నొప్పి, కీళ్ల నొప్పులు, దేహము ఊచుట, కడుపు పెరుగుట, లేవలేనట్టి బధకము, తల తిరుగుడు, మూర్ఛ, ఆకలి లేకుండుట, భోజన మన్న అసహ్యము, ఒక చెంబు నీటినికూడ ఎత్తలేని బలహీనము, సన్నిపాతము మొదలగు వ్యాధుల నన్నిటిని ఈ తైలము పోగొట్టి, గర్భమును శుద్ధిపరచి, సంతానమును కలిగించును. ఆరు విధము లయిన గొడ్రాలితనమును పారద్రోలును. గర్భోత్పత్తికి అడ్డము వచ్చు క్రిమి జాలమును చంపివేయును. దృఢ గాత్రులును, పూర్ణాయులును అగు సంతాన మును కల్గించును.

ఒక స్త్రీకి మూడు బుడ్ల మందు ఉపయోగింపవలెను. ఒక బుడ్డి ధర రు. 2-0-0. 3 బుడ్లు రు. 6-0-0.

తపాలా ఖర్చులు వేరు.

పళనివైద్య ఆసిరియర్, ఆర్. ఎమ్. కె. వేలుస్వామి పిళ్లై;

ముఖ్య కార్యాలయము: (హెడ్ ఆఫీసు) పళని. సిద్ధ వైద్యశాల, 18, బ్రాడ్వే, మద్రాసు.